పొదలకూరులో పోలీసు కవాతు

ప్రజాశక్తి-పొదలకూరు :ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సిఐ రాంబాబు కోరారు. శుక్రవారం పట్టణంలోని సంగం రోడ్డు కూడలి నుంచి రామనగర్ సెంటర్ వరకు, మండలంలోని చాటగొట్ల, మొగళ్లూరు గ్రామాల్లో సాయుధ బలగాలతో (బిఎస్ఎఫ్) కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించు కోవచ్చన్నారు. ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసుశాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తోందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, బిఎస్ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

జగన్‌ను సాగనంపడానికి సిద్ధమా

..మే13న విముక్తి
..కావలి, వింజమూరు సభల్లో చంద్రబాబు

కావలి సభలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వింజమూరు రోడ్ షోలో మాజీ సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారా అని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం కావలి, వింజమూరుల్లో ఆయన రోడ్‌షో, బహిరంగ సభలు నిర్వహించారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు కావలి ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలు టిడిపి అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ఐదేళ్ల కాలంలో జిల్లాలో వైసిపి నేతలు విధ్వంసం సృష్టించారన్నారు. ఇసుక, గ్రావెల్‌లలో దోచుకున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో చిన్న సైకోలు ఉన్నారంటూ వైసిపి ఎంఎల్‌ఎలను విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ఏ ఒక్క వ్యవస్థను సరిగా నడపకుండా విధ్వంసం సృష్టించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. ఇందులో కొందరు పోలీసుల పాత్ర ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి రాక్షసత్వం వల్ల డాక్టర్ సుధాకర్‌తో పాటు అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. అందుకే ప్రజలు జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధమయ్యారన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ప్రజల్లో మార్పు కనిపిస్తుందన్నారు. ఎక్కడికెళ్లినా జనం స్పందన అర్థమవుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో రానున్న అన్ని ప్రాజెక్టులు, పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని భరోసా ఇచ్చారు. కావలిలో జరిగిన బహిరంగ సభలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎం ఎల్‌ఎ అభ్యర్థి కావ్యకృష్ణారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎం.సుబ్బానాయుడు, తదితరులు పాల్గొన్నారు. రాత్రి ఏడు గంటలకు వింజమూరు సర్కిల్ నుంచి రోడ్‌షో నిర్వహించారు. ఆయన వాహనంలో అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వింజమూరు బజార్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకార్ల సురేష్, సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాబు సభల్లో నిర్వహణ లోపం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సభల్లో నిర్వహణలోపం కనిపించింది. కావలిలో బహిరంగ సభ మూడు గంటలకే నిర్వహిస్తామని ప్రకటించినా జనం రాలేదు. చంద్రబాబు నాయుడు హెలికాప్టర్‌లో 2.35 గంటలకు కావలి జెడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌లో దిగారు. ఆయనకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. నాలుగు గంటల వరకు బస్సులో విశ్రాంతి తీసుకున్నారు. ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఆశించిన స్థాయిలో జనం హాజరు కాలేదు.నేతల సమన్వయ లోపంతో సభ వెల వెల పోయింది. వింజమూరులో నిర్వహించిన రోడ్ షోలను నిర్వహణ లోపం కనిపించింది. చంద్రబాబు నాయుడు చీకటిలో తన వాహనం ఎక్కి వెళ్లారు.ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు కనిపించలేదు. వింజమూరు ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన సభ గందరగోళంగా సాగింది. బాబు ప్రసంగిస్తుండగానే జనం తిరిగి వెళ్లిపోయారు. రెండు సభలు పేలవంగా జరగడంతో జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసిం హస్వామికి 13 శనివారాలకు 21 హుండీల ద్వారా రూ.80,37,644ఆదాయం లభించినట్లు ఆలయ ఉప కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. మాలకొండ కళ్యాణమండపంలో కందుకూరు గ్రూప్ దేవాలయం కార్య నిర్వహణ అధికారులు బైరాగిచౌదరి, వివిఎల్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆ లెక్కింపులో పైన సూచించిన నగదుతో పాటు185 గ్రాముల బంగారం, వెండి కేజీ 8 గ్రాములతో పాటు 76 యుఎస్ఎ డాలర్లు, 100 ఆస్ట్రేలియా డాలర్లు, 200 యుఎఇ డైమండ్స్ లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధి విధానాలపై సమావేశం

ప్రజాశక్తి-వెంకటాచలం

ఆంధ్ర రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వమే అని మండల సీనియర్ నేత కుంచి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో వైసీపీ అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదన్నారు.ఎంపిగా వెలగపూడి వరప్రసాద్, ఎమ్మెల్యేగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అల్లూరు ప్రసాద్ నాయుడు, ఓబిసి మండల అధ్యక్షుడు అసనాపురం శ్రీనివాసులు, గొత్తల నరేష్ పాల్గొన్నారు.

వధువుకు 'బుర్రా' ఆశీర్వాదం

ప్రజాశక్తి-లింగసముద్రం

మండలంలోని మేదరమెట్లపాలెం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో కందుకూరు వైసిపి అభ్యర్థి, కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కనపర్తి మాల్యాద్రి మంజుల కుమార్తె మనిషా వివాహానికి హాజరై వధువుని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, వైసీపీ నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి, గణేష్ గంగిరెడ్డి, చీమల శ్రీనివాసులు యాదవ్, ఎందోటి పెద్ద మాల్యాద్రి, కనపర్తి రంగయ్య తదితరులున్నారు.

ఆశీర్వదిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ట్రస్టు సభ్యులు

కళ్యాణ మండప నిర్మాణ పనులు కొనసాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెంలో నిర్మాణంలోని కళ్యాణ మండపాన్ని మధ్యలోనే ఆపివేయించిన అరాచక శక్తులను నిలదీయాలని కోరుతూ ఆ గ్రామంలో ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులరెడ్డి, కార్యదర్శి ఆలూరు తిరుపాలు పేర్కొన్నారు.శుక్రవారం ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్టు చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ట్రస్టు కార్యదర్శి ఆలూరు.తిరుపాలు మాట్లాడుతూ పొట్టే పాలెం గ్రామంలో గత పదేళ్ల క్రితం హైస్కూల్ కమిటీ ఆధ్వర్యంలో 14 లక్షల రూపాయలతో 6 అడుగుల లోతుగల పతులను పూడ్చి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించిన విషయం తెలిసిందే. ప్రహరీ గోడ నిర్మించగా మిగిలిన 35లక్షల రూపాయలతో గత రెండేళ్ల క్రితం గ్రామంలోని అన్ని పార్టీల భాగస్వామ్యంతో ప్రగతి చారిటబుల్ ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసి ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నిర్మించేందుకోసం పంచాయతీలో తీర్మానం చేయించి కళ్యాణ మండపం నిర్మిస్తున్న విషయం మీరంతా చూస్తున్నారన్నారు. గ్రామంలోఅధికార పార్టీలోని బండి శ్రీకాంత్ రెడ్డి, అల్లారెడ్డి రవీందర్ రెడ్డి, దద్దోలు కోటేశ్వరరావు లాంటి కొంతమంది అరాచక శక్తులు పేదవారి కోసం నిర్మాణంచేస్తున్న కళ్యాణ మండపం కట్టడం చూసి ఓర్వ లేక గ్రామంలో రెండు మూడు చోట్ల స్థలాలు ఉన్నప్పటికీ నిర్మిస్తున్న కళ్యాణ మండపం స్థలంలో కమ్యూనిటీ హాలు, రైతు భరోసా కేంద్రం, సచివాలయం లాంటి భవనాలు కట్టి కాంట్రాక్టు చేసుకొని ఆదాయం సంపాదించుకోవాలని ప్రయత్నించారని తెలిపారు. కళ్యాణ మండపం కట్టేందుకు ఈ స్థలం తప్ప వేరేచోట గ్రామంలో స్థలం లేదన్నారు. ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఎలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామస్తుల సహకారంతో ఇవేమీ నిర్మించకుండా ఈ స్థలంలో కళ్యాణ మండపం మాత్రమే నిర్మించాలని నిర్మాణాన్ని చేపట్టి పని జరుగుతుందన్నారు. వీరు సంపాదించుకునేందుకు వీలు కుదరకపోవడంతో ప్రస్తుతం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి లాంటి అధికార పార్టీ నాయకులను అడ్డుపెట్టుకొని గ్రామంలో నిర్మాణంలోని కళ్యాణ మండపాన్ని కట్టనీయకుండా పిడబ్ల్యుడి అధికారులచేత ఆపివేయించారన్నారు. ట్రస్ట్ సభ్యులపై కేసులు పెట్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఇది చాలా దుర్మార్గమన్నారు. గ్రామంలోని అందరికోసం అతి తక్కువ ఖర్చుతో వివాహాలు, ఫంక్షన్లు చేసుకునేందుకు అనుకూలంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని ఆపివేయించిన అరాచక శక్తులను ఐక్యంగా ఎదిరిద్దాం, నిలదీద్దామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి తగిన శాస్తి చెప్పేందు కోసం, కళ్యాణ మండపం నిర్మించుకునేందుకోసం గ్రామంలోని ప్రజలందరూ ఐక్యమై వారిని ఓడించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ పొట్టేపాలెం చంద్రమౌళి, వైస్ చైర్మన్ బండి రఘునాథరెడ్డి, పొట్టి పాలెం సర్పంచ్ ఉలవపాటి ఏడుకొండలు, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, ట్రస్టు సభ్యులు దువ్వూరు జితేంద్రబాబు, విరువూరు వెంకటరమణయ్య, ఎడవల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-వెంకటాచలం:సర్వేపల్లి నియోజకవర్గం లో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పూడిపర్తి ఎగువమిట్ట గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ సిఎం జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి, నాయకులు కనుపూరు కోదండరామిరెడ్డి,మండల వెంకట శేషయ్య, రమణయ్య తదితరులున్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

విస్తృత స్థాయి సమావేశానికి తరలి రావాలి

ప్రజాశక్తి-పొదలకూరు

గుంటూరు జిల్లాలో శనివారం జరిగే ఎంఆర్‌పిఎస్ విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చేలా చూడాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జ నాయకులు సూరిపాక వాసుదేవరావు మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం సర్వేపల్లి నియోజకవర్గం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు తాటిపర్తి మస్తానయ్య మాదిగ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు అండగా నిలిచిన ఎన్‌డిఎ కూటమికే ఎంఆర్‌పిఎస్ మద్దతు ఇస్తుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డిని గెలిపించు కోవాల్సిన భాద్యత ప్రతి మాదిగ బిడ్డపై ఉందన్నారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో నేనున్నానని ముందుకు వచ్చిన ఎన్డీఏ కూటమి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు సంక్షేమ, ఆర్థిక రాజకీయ రంగాలలో అండగా ఉంటానని ఇచ్చిన హామీ ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చిందని తెలిపారు. గుంటూరులో శనివారం జరిగే రాష్ట్ర విస్తత స్థాయి సమావేశానికి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చేలా చూడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు,కొంగి వెంకట రమణయ్య, కొంగి మస్తానమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్ మోహన్, వెంకటేశ్వర్లు,పునీత్, పెంచలయ్య, ఎస్ పెంచలయ్య, కిసోర్, పెంచల ప్రసాద్, మహేష్ , శ్రీను, పెంచలయ్య, మస్తాన్, యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న సోమిరెడ్డి శృతి

సోమిరెడ్డి శృతి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని గొలగమూడి గ్రామంలోని హరిజనవాడలో ఉన్న చెన్నకేశవ స్వామి దేవస్థా నంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కూటమి తరపున సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందాలని దేవస్థానంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి హేమలత, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు దువ్వూరు లక్ష్మమ్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'బూసి' కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు

ఇటీవల మండలంలోని చిన మోపాడు వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తల్లి బూసి లక్ష్మమ్మ ను శుక్రవారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, కందుకూరు సిపిఐ నేతలతో కలిసి పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆమె కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాహనాలకు ఉండాల్సిన అనుమతులు లేకుండా వాహనాలను విచ్చలవిడిగా నడిపే వాళ్ళ ఎక్కువయ్యారన్నారు. అటువంటి వాహనాలను సంబంధిత అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఆయనతో పాటు సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, వై.ఆనందమోహన్, గుళ్లా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

పరామర్శిస్తున్న దృశ్యం

డాక్టర్లను కలిసిన రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో ప్రముఖ మైనార్టీ వర్గాలకు చెందిన డాక్టర్లను పెద్దలను అదేవిధంగా మసీదులు మత పెద్దల వారి ఆశీస్సులు కోసం ఇంటూరి రాజేష్ శుక్రవారం కలిశారు.పవిత్రమైన రంజాన్ మాసంలో పెద్దలందరూ నిండు మనసుతో యువకుడైన ఇంటూరి రాజేష్‌ని ఆశీర్వదిస్తూ గత మూడు సంవత్సరాల నుంచి కందుకూరు నియోజకవర్గంలో మీరు చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలు తెలుసుకుని ఉన్నామన్నారు.మా ఆశీస్సులు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నా మన్నారు. డాక్టర్ అజ్మల్ హుస్సేన్ వారి కుటుంబ సభ్యులు, హిదాయత్ కుటుంబ సభ్యులు అభినందించినట్లు తెలిపారు.

డాక్టర్‌ను కలిసిన ఇంటూరి రాజేష్

శిలువను మోస్తున్న దృశ్యం

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు
శిలువను మోసిన వేమిరెడ్డి, కోటంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

పవిత్ర గుడ్ ఫ్రైడే సందర్భంగా వివిధ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు శుక్రవారం నిర్వహించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్ ఫత్తేఖాన్ పేటలోని పునీత ఆంథోనీ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని శిలువను మోశారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన గుడ్ ఫ్రైడే రోజు పునీత ఆంథోని చర్చిలో పాల్గొనడం మా అదష్టమన్నారు.సర్వ సృష్టికర్త, మహోన్నతులైన ఏసు క్రీస్తును శిలువ వేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులందరూ నిర్వహించుకోవడం అందులో తాము పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్మార్గులను కూడా క్షమించిన కరుణామయుడు క్రీస్తుఅని అందుకే ఆయన యుగకర్త అయ్యాడన్నారని తెలిపారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదనయాదవ్

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఉలవపాడు

కనిగిరి శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ శుక్రవారం మండలంలోని బద్దిలపూడి, భీమవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనం రాఘవరెడ్డి, సర్పంచ్ అనిల్ రెడ్డి, సుబ్బారెడ్డి , నన్నం పోతురాజు, ఫేజుల్ , ఖాదర్ బాషా,కోటు కోటిలిగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని 20 వ వార్డు పోస్ట్ ఆఫీస్ సెంటర్, నందావారి వీధి, జనార్ధన స్వామి గుడి ప్రాంతాలలో శంఖారావం కార్యక్రమం కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సతీమణి సౌజన్య శుక్రవారం నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో కందుకూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతు ఇవ్వాలని ప్రచారం చేశారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు తోడుగా నిలిచారని, అన్ని వేళల్లో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రజా సమస్యలపై పోరాడుతున్న మంచి వ్యక్తి, అందరివాడు ఇంటూరి నాగేశ్వరావు ని బలపరచాలని అభ్యర్థించారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారని, ఆయన కూడా ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకుని, జగన్మోహన్ రెడ్డి బారినుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెబుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచునారాయణ, వార్డు నాయకులు వెంకటేశ్వర్లు,చీదేళ్ల పిచ్చయ్య, చీదేళ్ల వేణుగోపాల్, వడ్లమూడి విజయలక్ష్మి, యర్రా రమణమ్మ, యోగేశ్వరరావు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కందుకూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయానికి భారీగా తరలొచ్చిన నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నాగేశ్వరరావు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థాపించిన కొద్ది కాలంలోనే ప్రజలకు చేరువైన పార్టీ తెలుగుదేశం అని, ఈ 42 ఏళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని, తెలుగు ప్రజల బాగు కోసం పాటుపడిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో స్థానిక నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, నరసింహరావు, గోచిపాతల మోషే, తదితరులు పాల్గొన్నారు.


వలేటివారిపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని కొండసముద్రం గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని గ్రామ పార్టీ కన్వీనర్ ఘట్టమనేని సుబ్బారావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని కొండసముద్రం గ్రామంలో శుక్రవారం టీడీపీ ఆవిర్భావ సభను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ కన్వీనర్ సుబ్బారావు మాట్లాడారు.కార్యక్రమంలో పార్టీ బూత్ లెవెల్ ఇన్‌ఛార్జి ఉన్నం సురేష్, మన్నం చిరంజీవి, నలమోతు రాంబాబు, నలమోతు కోటయ్య, గ్రామ టిడిపి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని టిడిపి కార్యాలయంలో 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరాపోపటు చేసిన సమావేశంలో కోవూరు పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపించిన 9నెలలోనే అధికారంలోకి వచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం మహిళల హక్కుల కోసం ప్రపంచ పటంలో తెలుగోది కీర్తి ప్రతిషను దాటి చెప్పిన ఏకైక నాయకుడు దివంగత నేత ఎన్‌టిఆర్ అని కొనియాడారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజలకు సేవ చేసే పార్టీ టిడిపియే అన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను అవిష్కరించి 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లేగుంటపాడు సర్పంచ్ రాజుగోపాల్ రెడ్డి, అశోక్‌రెడ్డి, శివారెడ్డి, సుబ్బానాయుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాలుకరాణి వెంకట్, జహంగీర్, మసూర్, సాధిక్ ఉయ్యూరు వేణు, బాలరవి, వెంకటేశ్వర్లు, ఇమామ్‌బాషా, డి.విజయాబాబు, రవీంద్రరెడ్డి, పి.సుధుసూదన్రావు, శ్యామ్, హరి, ఎంపిటిసి నాగరాజు, తదితరులున్నారు.


కోవూరులో మాట్లాడుతున్న నాయకులు


కొడవలూరులో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలం నార్తు రాజుపాలెం గ్రామం కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి అభ్యర్థి వేమిరెడ్డి.ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన పార్టీ టిడిపి అని, నందమూరి తారక రామారావు, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో, తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ చిత్రపటం నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో మందిపాటి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ఇరువురు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంఎల్సి బోదాటి రాధయ్య, చెక్క మదన్, గరికపాటి రాజేంద్ర, తువ్వర.ప్రవీణ్ కుమార్, పాటూరి.రమేష్ బాబు, పాటూరి రవీంద్రబాబు, పిట్టి సూర్యనారాయణ యాదవ్, దేగ దయాకర్ రెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, బడుగు శ్రీనివాసులు, నారప్ప నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



'నాగరత్నం'కు సన్మానం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ నాయకులు, వీర వనితలు, జనసైనికుల సమక్షంలో శుక్రవారం కృష్ణా, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా పవన్‌కళ్యాణ్‌ను నియమించిన జిల్లా వీర మహిళ నాగరత్నం యాదవ్‌కు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో వీరమహిళలు కందుల కవిత, కొప్పుల లక్ష్మిలు శాలువాకప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా నాగరత్నం యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా అళహరి సుధాకర్ ఇంత పెద్ద పార్టీ ఆఫీస్ ఓపెన్ చేసి అందరికీ మేలు జరగాలనే సదుద్దేశంతో పార్టీ అధిష్ఠానంతో తరచూ మాట్లాడుతూ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అలానే రాబోయే రోజుల్లో కావలి నియోజకవర్గ వీర మహిళల కమిటీ వేసి సెంట్రల్ ఆఫీస్‌కు పంపుతానని తెలిపారు. ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ మాట్లాడుతూ నాగరత్నం జనసేన పార్టీ కోసం పార్టీ స్థాపించిన నాటి నుండి ఏ పదవీ లేకపోయినా కష్టపడి జిల్లా మొత్తం తిరుగుతూ పార్టీకి ఎంతో సేవ చేశారని తెలిపారు. అందువల్లే ఈ రోజు పార్టీ అధ్యక్షులు వారే స్వయంగా వీరికి ఈ పదవి ఇచ్చారని, రాబోయే రోజుల్లో కావలి నియోజకవర్గంలో వీర మహిళలకు దిశానిర్దేశం చేసి కావలిలో ఉన్న ఎంతో మంది వీర మహిళలకు అండగా ఉండి వారికి చేయుతనివ్వాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమలో కృష్ణయ్య, సుధీర్, మస్తాన్, కొండయ్య, ఆలా శ్రీనాథ్, వెంకయ్య, ఎం.శ్రీను, పసుపులేటి బాలు, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొని వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆహారపొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ శాశ్వతదాతలైన కె.శ్రీనివాసరావు – ఎన్ సి లలిత దంపతుల కుమారుడు జైసాయిరామ్ భావన్ జ్ఞాపకార్థం సంయుక్త సేవాసంస్థ ద్వారా సర్వాయపాలెం గిరిజన కాలనీలో ఉన్న నిరుపేదలకు బిర్యాని పాకెట్లు, అరటిపండ్లు, స్వీట్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ శాశ్వతదాతలైన కె.శ్రీనివాసరావు – లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ దివంగతులై కొన్ని యేళ్ళు గడిచినా నిత్యం తన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ప్రతియేటా 29వ తేదీన పేదలకు ఆకలి తీరుస్తూ ఎంతో మందికి ఆదర్శంగా ఉన్నారని తెలియజేశారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చడంపై వారి కుమారుడిపై వారికున్న ప్రేమకు నిదర్శనమని తెలియజేశారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రంజాన్‌మాసం సందర్భంగా నిత్య అన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని పెద్దమసీదు, బేఠీ మసీదు వద్ద ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు దాదాపు 450మందికి బిర్యానీ బాక్సుల్లో పెట్టి అందజేశారు. ముందుగా కంచి పరమేశ్వర్‌రెడ్డికి ముస్లిం సోదరులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ కంచి పరమేశ్వర్ రెడ్డి ఆత్మకూరు పట్టణంలో ఆయన మంచి హృదయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం చేస్తూ, అలాగే చనిపోయిన వారికి మట్టి ఖర్చులు ఇవ్వడం, చనిపోయిన వారి కోసం ఫ్రీజర్లు ఏర్పాటు చేయడం, అలాగే కైలాస రథం ఏర్పాటు చేయడం, ఇటువంటి సేవాకార్యక్రమాలు చేసి తన సేవాగుణాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఆయన కుటుంబం చల్లగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తామని తెలియజేశారు. రంజాన్ సందర్భంగా బేఠీ మసీదు వద్ద బాత్రూం కట్టుకోవడానికి రూ.50వేలు ఇస్తానని కంచి పరమేశ్వర్ రెడ్డి చెప్పినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. కార్యక్రమంలో కంచి పరమేశ్వర్‌రెడ్డి అల్లుడు జి.సత్యనారాయణ రెడ్డి, శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి, అచ్యుల నరసింహారెడ్డి, నెల్లూరు వీరారెడ్డి, రామిరెడ్డి అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు

ప్రజాశక్తి-కావలి

మండలంలోని తాళ్లపాళెం పంచాయతీలోని నిత్య సహాయమాత చర్చిలో ఫాదర్ విన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే ఉపవాస ప్రార్థనలు చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని వీధుల్లో శిలువను మోసి యేసు ఖ్యాతిని కొనియాడారు. కార్యక్రమంలో సిస్టర్స్ జెసింతా, జెనోవా, జోస్మిన్, గ్రామస్తులు విడవలూరు విజయ్‌కుమార్, గోను గౌతమ్, సంజయ్, థామస్, రఘువరన్, సహాయరాజ్, భువనేశ్వర్, ప్రసాద్, రాధయ్య, తదితరులు పాల్గొని గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి తూర్పు బోయమడుగుల, విరువూరు, వరికుంటపాడు, జడదేవి, కృష్ణంరాజు పల్లి, కొండాయపాలెం, తిమ్మారెడ్డిపల్లి, రొంపిదొడ్ల, తదితర గ్రామాలలో శుక్రవారం క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో వేకువజాము నుండి మధ్యాహ్నం మూడు వరకు ఉపవాస ప్రార్థనలో గడిపారు. ఈ సందర్భంగా మత పెద్దలు క్రైస్తవ భక్తి గీతాలు, దైవ సందేశాలు అందించి గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పట్టణంలోని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు చరిత్రను భక్తులకు పాస్టర్లు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను చదివి వినిపించారు . పాటలు పాడారు.

హోరెత్తిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నృత్యం చేస్తున్న డప్పు కళాకారులు

ఉదయగిరి నియోజక వర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వివిధ వేషధారణలో నృత్యాలు, భజనలు, కోలాటాలు, డప్పులు నెమలాటగాళ్లతో వింజమూరు వీధులు హోరెత్తుతున్నాయి. శుక్రవారం వింజమూరు మండలంలో తెలుగు తమ్ముళ్ల ప్రజానీకం ఉల్లాసం ఆనందం కోసం సాంస్కృతిక కార్యక్రమాలను కాకర్ల సురేష్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరుతో 160 నియోజకవర్గాల్లో పర్యటించేందుకు చిత్తూరు జిల్లా పలమనేరు నుండి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. నియోజకవర్గం వింజమూరుకు నారా చంద్రబాబు నాయుడు వస్తున్న నేపథ్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

జగన్ అరాచక పాలనకు సమాధి కట్టండి

ప్రజాగళం రోడ్‌షోలో నారా చంద్రబాబునాయుడు పిలుపు

ప్రజాశక్తి-కావలి

ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి రక్షణ ఇవ్వలేని జగన్ మోహన్‌రెడ్డి నియంతృత్వ, నిరంకుశ, ఆరాచక పరిపాలనకు సమాధి కట్టాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కావలి ఎ.ఎం.బేకరీ సెంటర్‌లో జరిగిన " ప్రజాగళం " రోడ్ షో సందర్భంగా అయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జగన్ 5యేళ్ళ పరిపాలనలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేదని తెలిపారు. వాళ్లకు పి.ఆర్.సి., ప్రావిడెంట్ ఫండ్, వంటివి అందుతున్నాయా అని ప్రశ్నించారు. లేదు అని ప్రజల సమాధానం విని, అందుకే వారికీ గుర్తు చేయడానికి, వారి తరుపున పోరాడడానికి ముందుకొచ్చానని అన్నారు. తాను 45 యేళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, కానీ జగన్ లాంటి సి.ఎం.ను ఎక్కడా చూడలేదన్నారు. ఆయనకు రాజ్యాంగంపైన కానీ, రాజ్యాంగ వ్యవస్థలపై కానీ నమ్మకం, విశ్వాసం లేవన్నారు. తనకు గిట్టక పోతే అయన పే.టి.ఎం. బ్యాచ్‌లతో రెచ్చగొట్టడం,

మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

అదేమంటే దాడి చేయించడం, పోలీస్ రిపోర్ట్ ఇప్పించి, కేసులు పెట్టడం, జైళ్ల పాలు చేయడం, అదీ చాలకపోతే సి.బి.ఐ., సి.ఐ.డి.లను పంపడం, నానా ఇబ్బందులు పెట్టడం, కక్ష సాధిచడం, అదీ చాలకపోతే చంపించడం ఆయన నైజమన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో చంపించి, సొంత చెల్లెళ్లను కించపరుస్తూ, వాళ్లపై తప్పుడు కేసులు పెట్టించిన వ్యక్తి అని అన్నారు. పేదల కడుపు నింపాలని రూ.5లకే అన్నం పెట్టే " అన్న క్యాంటీన్"లను టిడిపి పెడితే, పేదల ఓట్లతో తాను గెలిచి నిర్ధాక్షిణ్యంగా అన్న క్యాంటీన్‌లను మూసివేసిన జగన్ పెత్తందారా? కాదా.. అని ప్రశ్నించారు. తాము గెలిస్తే, అన్ని వర్గాల ఆదాయాలు పెంచి, ఖర్చులు తగ్గించి, జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. ఆడబిడ్డ నిధి కింద కుటుంబంలోని ఒక్కో ఆడపిల్లకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద తల్లికి నెలకు రూ.1500 అందజేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అన్నదాత పథకం కింద రైతుకు సాలుకు రూ.20 వేలు ఇస్తామన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధరలు, సబ్సిడీలు అందజేస్తామన్నారు. 5యేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండరు ప్రకటిస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయిస్తామన్నారు. ఫ్యామిలీ పెన్షన్లను రూ.3 వేల నుండి రూ.4వేలకు పెంచుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి దగ్గుమాటి (కావ్య) క్రిష్ణారెడ్డిలను పరిచయం చేస్తూ, కావలి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు దృష్టికి తెచ్చారు.

సిఎఎను బలపరిచే పార్టీలను ఓడించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్‌ఆర్‌సి, సిఎఎను బలపరిచే బిజెపి ఉమ్మడి అభ్యర్థులను, వైసిపిని రానున్న ఎన్నికల్లో తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మసీదు ఆవరణంలో సిపిఎం మండల కార్యదర్శి పర్వీన్, కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌సి, సిఎఎ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలు కోసం నిబంధనల మార్గదర్శ రాజ్యాంగ విరుద్ధమని, దేశ సమైక్యతకు ప్రమాదకరమైన చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. వీటికి సహకరించిన వైసిపి, బిజెపి, టిడిపి ఉమ్మడి పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. మోడీ

కరపత్రాలను అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వం వస్తే జరిగే పరిణామాలకు ప్రతీకగా బాధ్యతాయుతంగా ఓటు వేసే ప్రతిక్రియ అవలంబించి ఓటు వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, రమణయ్య, తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపికి కాటంరెడ్డి రాజీనామా..

ప్రజాశక్తి-అల్లూరు

రాజీనామా పత్రాన్ని చూపుతున్న కాటంరెడ్డి

మాజీ ఎంపిటిసి కాటంరెడ్డి విష్ణువర్ధన్ శుక్రవారం అల్లూరులోని తన స్వగ్రామం వద్ద అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి విష్ణువర్ధన్ రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. టిడిపికి రాజీనామా చేసిన పత్రాన్ని చూపించారు. అనంతరం కాటంరెడ్డి విష్ణువర్ధన్ మాట్లాడుతూ వైసిపిలోకి రెండుమూడు రోజుల్లో ఆ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు పురిణి పంచాయతీ ఎంపిటిసి సయ్యద్ దిలీప్ రాజీనామా చేశారు. వారివెంటే తాము అంటూ కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామం, ముంగమూరు, కడనూతల, కొవ్వూరుపల్లి, విశ్వనాథరావుపేట పంచాయతీలలో శుక్రవారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతీవీధి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎగా తనకు, ముఖ్యమంత్రిగా జగనన్నకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న విజయసాయిరెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని తెలియజేశారు. జగనన్న అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ డైరెక్టుగా అకౌంట్లోనే నగదు జమచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సర్పంచులు, గండూరి మంజుల, రాయి సుప్రజా, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, మద్దిబోయిన పద్మమ్మ, సీనియర్ నాయకులు మేకల శ్రీను, గండూరి శ్రీనివాసులు, మల్ల రెడ్డి, తోటపల్లి సాగర్, పెండ్లి వెంకటేశ్వర్లు, డబ్బీర్ శ్రీధర్, షమీవుల్లా, కంటేపల్లి కిష్టయ్య, కుందుర్తి శ్రీనివాసులు, భాస్కర్, దయాకర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను పక్క రాష్ట్రానికి పంపించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువత కర్ణాటక, తమిళనాడుకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు రావాలన్నా, ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం కూటమి విజయాన్ని ఏ పార్టీ ఆపలేదని నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌లు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ బయన్న, ఎల్ సి రమణారెడ్డి, ఘన మేస్త్రి రాజు, హరీష్ యాదవ్, జల్సా యాదవ్, శివ రామోహన్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతంగా తీర్చిదిద్దారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందవరం గ్రామంలో శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంఎల్ఎ ప్రజలను రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రెండు ప్రభుత్వాలు పాలన సాగించాయని, గతంలో టిడిపి ప్రభుత్వం, ప్రస్తుతం వైసిపి ప్రభుత్వాలు అందించిన పాలనలో వ్యత్యాసాన్ని గమనించే ప్రజలు ఓటు వేయాలన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో దుస్థితిలో ఉన్న ప్రభుత్వ విద్యను ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి వచ్చాక విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలను చేపట్టారని తెలిపారు. దాంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగిందన్నారు. వైద్యంలో అనేక మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

నుంచి రూ.25లక్షలకు పెంచారని, విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయన్నారు. నందవరంలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.11.2 కోట్లు నిధులు అందజేసినట్లు, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అందజేశామన్నారు. గతంలో పర్యటించిన సమయంలో ఇంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని, రానున్న రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో మిగిలిన ఉన్న సైడ్ డ్రెయిన్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు, సిమెంటు రోడ్లతో పాటు కాలనీలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని, రానున్న మన ప్రభుత్వంలో వీటన్నింటినీ తప్పక పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. గతంలో పింఛను పొందాలంటే జన్మభూమి కమిటీలకు సలాములు కొట్టాల్సిన పరిస్థితి ఉండేదని, లేదంటే వారి పార్టీ జెండాను మోయాల్సిన పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పింఛన్లు మంజూరు చేశారని, రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమానికే అందజేశారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆదరించాల్సిన అవసరం ఉందని, ఓటు అడిగే హక్కు వైసిపికి మాత్రమే ఉందని, మేనిఫెస్టోలో ప్రకటించిన 99శాతం హామీలను నెరవేర్చి మళ్లీ ధైర్యంగా ఓటు అడుగుతున్నామన్నారు. చంద్రబాబునాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కొలేక పొత్తులు పెట్టుకునేందుకు ఢిల్లీ పెద్దలను, సినిమా యాక్టర్లను తీసుకొచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే పాలన ప్రజలకు ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. ఇన్నాళ్ల రాజకీయంలో చంద్రబాబు నాయుడే కుప్పంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందంటే, మన ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాలిబోయిన రామ్మోహన్, ఎంపిటిసి నూనె ప్రసాద్, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, జిల్లా మైనార్టీసెల్ సెక్రటరీ మౌలాలి, యూత్ జిల్లా యువత విభాగం సెక్రెటరీ ప్రతాపరెడ్డి, వైసిపి నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి, ఖాదర్ బాషా, రామచంద్రా రెడ్డి, సింగనపల్లి వైసిపి నాయకులు రాచాల శ్రీనివాస్ యాదవ్, రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

70శాతం వరి కోతలు పూర్తి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో 70శాతం వరకు వరికోతలు పూర్తయినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జరుగుతున్న వరికోతలను మండల వ్యవసాయాధికారి ఇందిరావతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిపిటి 5204 దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. మార్కెట్ ధర కూడా పుట్టికి రూ.22 వేల నుంచి రూ.23వేల రూపాయలు వస్తుందన్నారు. అదేవిధంగా కెఎన్ఎం 1638 రకం పుట్టి ధర రూ.22 వేలు వరకు ఉందన్నారు. దాంతో ఈ ప్రాంత రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులు ప్రస్తుతం వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించి పురుగుమందులు, తెగుళ్ల మందులు పిచికారి చేసే విషయంలో ముందుకు

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ఇందిరావతి

సాగి ఉంటే రైతుకు మరింత ఆదాయం పెరిగేదన్నారు. ప్రస్తుతం ఎండలు బాగా ఉన్నందున రైతులు ధాన్యాన్ని నిల్వ ఉంచుకుని అమ్ముకుంటే మరింత లాభం వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివిఎ చైతన్య, రైతులు ఎన్.రామ్మూర్తి, వి.మల్లికార్జున్‌రెడ్డి, మురళి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

'ప్రజాగళం'కు తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వింజమూరులో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం సభకు మండలంలోని టిడిపి శ్రేణులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. మండలంలోని 24 పంచాయతీల నుండి 2వేల మందికి పైగా ప్రత్యేక వాహనాలలో కాకర్ల సురేష్ నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ తరలి వెళ్లారు. పెద్దిరెడ్డిపల్లిలో టిడిపి యూనిట్ విభాగ ఇన్‌ఛార్జి నాదెళ్ల రాజా ఆధ్వర్యంలో ప్రజాగళం సభకు నాయకులు బయల్దేరారు.

కార్యకర్తలందరికీ ధన్యవాదాలు

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజక వర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన రాజ్యసభ సభ్యుడు నెల్లూరు ఎంపి అభ్యర్థి వేనుంబాక విజయసాయిరెడ్డి చేపట్టిన వైసిపి ప్రచార సభ రోడ్డు షోలో పాల్గొని విజయవంతం చేసిన వైసిపి కార్యకర్తలకు,

అభిమానులకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి తెలిపారు. గురువారం సీతారామపురం మండల కేంద్రంలోని ఎల్‌విఆర్ జూనియర్ కళాశాల నుండి మొదలైన రోడ్ షో బస్టాండ్ సెంటర్ వరకు సుమారు కిలోమీటర్ మేర రోడ్డు మొత్తం ప్రజలతో నిండిపోయిందని, అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. విజయసాయి రెడ్డి రోడ్డు షోను చూసిన ప్రతిపక్ష పార్టీలు అక్కస్సుతో పనికిమాలిన ట్రోల్స్ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. సీతారామపురంలో జరిగిన వైసిపి ప్రచారానికి ప్రజల నుండి వచ్చిన స్పందనను చూసి ప్రతిపక్ష పార్టీలకు మతి పోయిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలమంది ప్రజలు రోడ్‌షోలో పాల్గొనడంతో ప్రతిపక్ష పార్టీలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. వైసిపి అభ్యర్థుల విజయం సీతారామపురం నుండి మొదలైందన్నారు.

నీటి తగ్గింపుపై రైతుల ఆందోళన

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయం నుంచి ఉత్తర కాలువ నీటి విడుదల తగ్గింపుపై రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ పంట చేతికందే సమయంలో నీటి విడుదల తగ్గిస్తే ఇబ్బందులు పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఆలోచించి ఉత్తర కాలవ రైతులకు న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు.

'మేకపాటి' ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసిపిలో ఉండి ఐదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి ఇప్పుడు కొందరు పార్టీ మారుతున్నారని, వారెందుకు పార్టీలు మారుతున్నారో ప్రజలందరికీ తెలుసునని, అయినప్పటికీ నిజమైన వైసిపి కేడర్ తమ వెంటే ఉందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. నందరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వారివెంట ఉన్నవారని, గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీలో ఉన్న వారినే తిరిగి పార్టీలో చేర్చుకుంటూ ఏదో అయిపోయిందంటూ ప్రజల్లో చూపించేందుకే ఇలాంటివి చేస్తున్నారని, ఈ కాలంలో ప్రజలు వాటిని నమ్మేస్థితిలో లేరన్నారు. రెండుసార్లు మేకపాటి గౌతమ్‌రెడ్డి వెంట నడిచి ఆయనను గెలిపించి ప్రజాప్రతినిధిగా నిలబెట్టేందుకు తోడుగా ఉన్న నాయకులంతా ఇప్పుడు తమవెంటే ఉన్నారని, పార్టీ కోసం నిజంగా కష్టపడిన నాయకులంతా తమవెంటే ఉన్నారని, అర్ధరాత్రి ఇళ్లకు వచ్చే వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ నాయకులను సైతం ముందుగా హెచ్చరించుకున్నామని, ఇలాంటివి మరెక్కడైనా జరుగుతాయో కానీ జగనన్న ప్రభుత్వంలో జరగవన్నారు. 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి సంక్షేమాన్ని అందజేశారని తెలిపారు. వైఎస్ఆర్ చేయూత పథకం చేసిన సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా ఆలస్యమవుతుందని ముందుగానే ప్రజలకు జగనన్న తెలియచేశారని, తప్పక సంక్షేమం పూర్తిగా అందజేస్తాని, ప్రజాశీర్వాదంతో 175 స్థానాల్లోనూ విజయం సాధిస్తామన్నారు. ముస్లీం

ప్రార్థనలు చేపడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

మైనారిటీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విశేషంగా కృషి చేశారన్నారు. నందవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్లీం మైనారిటీలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అందచేస్తున్న ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ మేకపాటి పాల్గొన్నారు. తొలుత స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొన్న ఆయనను మత పెద్దలు ఆశీర్వదించారు. పాదయాత్రలో ముస్లిముల సమస్యలను తెలుసుకున్న సిఎం జగన్ అధికారంలోకి రాగానే వారికి అండగా నిలిచారన్నారు. ఉపముఖ్యమంత్రి పదవితో పాటు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లుగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఉర్దూకు రాష్ట్ర రెండో అధికార భాష హోదా కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం ఇఫ్తార్‌లో ముస్లిములతో కలసి సహపంక్తి భోజనం చేశారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

టిడిపి ఆవిర్భావమే రాజకీయ చైతన్యాన్ని ప్రజల్లో నింపుతుందని మాజీ మంత్రి టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రవితేజ కళ్యాణ మండపంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి మాట్లా డుతూ సంక్షేమ పథకాలకు నాంది పలికింది టిడిపియేనని ఆయన గుర్తు చేశారు. ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పేదల శ్రేయసే లక్ష్యంగా పనిచేశారని తెలిపారు. ఉన్నత ఆశయంతో నిర్మించిన పార్టీని చంద్రబాబు నాయు డు ఆయన బాటలోనే నడుస్తున్నట్లు వివరించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆత్మకూరు పట్టణ పరిధిలోని నాయకులు బూత్‌లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

D.P.M.COLLEGE OF EDUCATION (DPCE)
Atmakur, SPSR Nellore (Dt).

B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT AND SPOT ADMISSIONS 2023-24
Management Seats-25 Spot Admissions Seats-55

Applications are invited from the eligible candidates for **Category -B (Management) and Category-A (Spot Admissions)** two years **B.Ed. course** for the **academic year 2023-24. Eligibility: B.A./B.Sc.,/B.Com./B.B.A./B.Tech./PG** from any recognized university. Seats will be filled as per the guidelines of the **convenor AP Ed.CET-2023 and APSCHE, Guntur. Last date** for the receipt of filled applications and seat allotment **03-04-2024.**

Principal 8985718995, 8500754530, 97038 40843
Correspondent 94908997509